జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

వర్సిటీ ఇన్‌చార్జి వీసీ బుర్రా వెంకటేశం

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 10 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో నిరుద్యోగుల కోసం జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయమని, జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ బుర్రా వెంకటేశం అన్నారు. శనివారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో నిపుణ సొసైటీ, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, రాంకీ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, యూఐఐసీ డైరెక్టర్ ఎ.రజనీ, డిప్యూటీ డైరెక్టర్ సురేశ్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రాంతీయ కార్యదర్శి విద్యాభూషన్, లక్ష్మీకుమారి, సుభద్రా రాణి, రామ్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. విద్యార్థులు జాబ్‌మేళాల్లో పాల్గొన్నప్పుడే... ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలు తెలుస్తాయన్నారు. ఇంటర్వ్యూల్లో పాల్గొన్నప్పుడు భయం పోతుందని, మరోసారి ఉన్నతంగా సిద్ధం కావడానికి ఉపయోగపడుతుందన్నారు. జాబ్‌మేళాలో పాల్గొన్న ఆయా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ప్రైవేట్ బ్యాంక్‌లు, ఫార్మా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి.. ఆయా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను అగిడితెలుసుకున్నారు. ఆనంతరం ఆయా సంస్థల్లో ఉద్యోగాలు పొందినవారికి నియామక పత్రాలు అందించారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో జాబ్‌మేళాలో ఇన్‌చార్జి వీసీ బుర్రా వెంకటేశం, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు

ఖాకీల కర్కశత్వం..!

- పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో థర్డ్ డిగ్రీ
- చేతులు వెనక్కి విరిచి.. తాళ్లతో కట్టి.. రబ్బర్ బ్యాట్‌తో కొట్టి చిత్రహింసలు
- కమిలిన గాయాలు..దవాఖానకు తరలింపు
- ఫలహారం బండి ఊరేగింపులో రౌడీషీటర్‌ను వదిలి తమపై హత్యాయత్నం కేసు
- గోడువెళ్లబోసుకున్న ముగ్గురు బాధితులు

ఓపెన్ టాప్ జీపులో కూర్చుని హుక్కా పీల్చుతున్న రౌడీ షీటర్ బిల్లా పవన్ (ఫైల్)

వెంగళరావునగర్, ఆగస్టు 10 : బోనాల ఫలహార బండి ఊరేగింపులో రెచ్చగొట్టిన రౌడీషీటర్‌ను నియంత్రించకుండా.. ఆడ్డుకున్న తమను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి, థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని ముగ్గురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒళ్లంతా కుళ్లబొడిచి.. నోరు తెరిచి న్యాయమూర్తికి చెప్తే గంజాయి కేసు పెడుతామని, రౌడీషీట్లు తెరుస్తామంటూ బెదిరించారని తెలిపారు. శనివారం థర్డ్ డిగ్రీకు గురైన ముగ్గురు బాధితులు శివ, నాగేంద్ర, అనిల్‌లు యూసుఫ్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమకు జరిగిన అన్యాయంపై ఏకరువు పెట్టారు. ఈ నెల 5న రౌడీషీటర్ బిల్లా పవన్ బోనాలసాకుతో అనుమతిలేని రూట్‌లో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ ఇంటి ముందు రౌడీషీటర్ బిల్లా పవన్ ఓపెన్ టాప్ జీపులో కూర్చుని హుక్కా పీల్చుతూ కవ్వింపు చర్యలకుదిగాడు..దీంతో నవీన్‌యాదవ్ అనుచరులైన తాము జీపు డ్రైవర్‌ను ముందుకు పోనివ్వాలని కోరగా.. డ్రైవర్‌ను కొట్టామని హత్యాయత్నం పెట్టిన కేసులో ఈ నెల 7న రాత్రి 3 గంటల సమయానికి జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో సీఐ ముందు లొంగిపోయాయని.. అక్కడి నుంచి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. తమతోపాటు మరో 20 మందిపై హత్యాయత్నం కేసు పెట్టారని.. ఇదంతా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి ఆనందం కోసం పోలీసులు తమను చిత్రహింసలకు గురిచేశారని వాపోయారు.

థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఏసీపీ

రబ్బర్ బ్యాట్‌తో పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని.. మా చేతుల్ని వెనక్కి విరిచి తాడుతో బంధించి.. కుళ్లబొడిచారని, వారి దెబ్బలకు మా ఒళ్లంతా కమిలిన గాయాలయ్యాయని ముగ్గురు బాధితులు వాపోయారు. గొడవలో కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్, అతని సోదరుడు వెంకట్ యాదవ్‌ల ప్రమేయం ఉందని చెప్పాలని తమను చిత్రహింసలకు గురిచేసి బెదిరించారని తెలిపారు. అంతేకాకుండా మధురానగర్ పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడి నుంచి యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వరకు తమను రోడ్డుపై నడిపిస్తూ కాలర్ పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. నోరు తెరిచి న్యాయస్థానంలో చెబితే అక్రమంగా గంజాయి కేసు పెడుతామని ఏసీపీ బెదిరించారని తెలిపారు. కోర్టులో సైతం కానిస్టేబుల్ సైగలతో మమ్మల్ని బెదిరించి.. తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకున్నారని బాధితులు తెలిపారు.

పోలీసు కొట్టిన గాయాన్ని చూపుతున్న బాధితుడు నాగేంద్ర

ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం

గొడవ గురించి ముందే పోలీసులను చెప్పినా వారు పట్టించుకోలేదు. ఊరేగింపు గంటముందు కూడా మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డికి ఫోన్ చేస్తే స్పందించలేదు. పోలీసుల చేతుల్లో చిత్రహింసలు గురైన ముగ్గురికి మేం వైద్య పరీక్షలు చేయించాం. ఆ రిపోర్టులతో న్యాయస్థానం తలుపు తట్టి న్యాయపోరాటం చేస్తాం. రౌడీషీటర్‌ను నియంత్రించకుండా అతడిని ఊరేగింపులో పాల్గొనేలా సహకరించి..మా అనుచరులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులతీరుపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తాం. –నవీన్ యాదవ్, కాంగ్రెస్ నేత

ఆరోపణలు అవాస్తవం

నాపై నిందితులు చేస్తున్న ఆరోపణలు అన్నీ అవాస్తవం..నిందితులను మేం కొట్టలేదు. వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవి.. కావాలనే మాపై నిందారోపణలు చేస్తున్నారు.
– మోహన్‌కుమార్, పంజాగుట్ట ఏసీపీ

క్రెడాయ్ ప్రాపర్టీ షోను సందర్శించిన టాలీవుడ్ నటి శ్రీలీల, అసోసియేషన్ ప్రతినిధులు

క్రెడాయ్ షోలో నటి శ్రీలీల సందడి

కుత్బుల్లాపూర్,ఆగస్టు10: కొంపల్లిలో శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో శనివారం రెండో రోజు కొనసాగింది. టాలీవుడ్ నటి శ్రీలీల రావడంతో ప్రాపర్టీ షోలో సందడి నెలకొంది. హైదరాబాద్‌లో అత్యుత్తమ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రదర్శించే అద్భుతమైన ప్రాపర్టీ షోను ఏర్పాటు చేయడం క్రెడాయ్ బృందాన్ని ఆమె అభినందించింది. అభివృద్ధి చెందుతున్న నగరంలో తమ సొంతింటి కలను నిజం చేసుకోవాలనే వారికి క్రెడాయ్ ప్రాపర్టీషో వేదికగా నిలిచిందన్నారు. బాలానగర్, కొంపల్లి, శామీర్‌పేట్, మేడ్చల్, అల్వాల్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లతో కూడిన అత్యుత్తమ ప్రాజెక్టులను ఒకేచోట ఏర్పాటు చేశారని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జైదీప్‌రెడ్డి, సెక్రటరీ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై వాదించిన అడ్వకేట్‌కు సన్మానం

అడ్వకేట్ సిద్ధార్థ లూథ్రాను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య, గెల్వయ్య

అంబర్‌పేట, ఆగస్టు 10: సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ కోసం వాదించిన.. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అడ్వకేట్ సిద్ధార్థ లూథ్రాను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, జాతీయ నాయకుడు, రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ లూథ్ర మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న 59 కులాలకు సమానంగా రిజర్వేషన్లు పంపిణీ జరగాలని, అప్పుడే మాదిగ, మాదిగ ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. 30 సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణకు పోరాటం చేస్తున్న సమస్యపై సుప్రీంలో వాదించినందుకు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ న్యాయవాదుల సంఘం నాయకుడు కొమ్ము ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెల్వయ్య, ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు డి.ఎస్.రాజు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల యాదగిరి, దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ తదితరులు అడ్వకేట్ సిద్ధార్థ లూథ్రకు కృతజ్ఞతలు తెలిపారు.

నా చావుకు ఎవరూ కారణం కాదు

అంబర్‌పేట, ఆగస్టు 10: బ్యూటీషియన్ కోర్సు నేర్చుకోవడానికి మహారాష్ట్ర నుంచి వచ్చిన ఓ యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్ర హింగోలి జిల్లాకు చెందిన అనుష్కకోలే(21) శివం రోడ్డులో గల ఎన్ ఎస్టీయూ(పాత ఏటీఐ) క్యాంపస్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఉంటూ బ్యూటీషియన్ కోర్సు నేర్చుకుంటున్నది. శుక్రవారంతో కోర్సు కూడా పూర్తయింది. సొంత ఇంటికి పోవాలని నిర్ణయించుకుని వెళ్లలేదు. తాను ఉంటున్న హాస్టల్ గదిలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించగా... అక్కడ సూసైడ్ నోట్ లభించంది. అందులో తన మరణానికి ఎవరు కారణం కాదని, ఎలాంటి కేసులు, విచారణగానీ అవసరం లేదని అని రాసి ఉంది. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డార్క్‌నెట్‌లో డ్రగ్ మాఫియా

నాడు 'నో సేల్‌ఫర్ తెలంగాణ' బోర్డులు నేడు యాక్టివ్ అవుతున్న మాఫియాలు

సిటీబ్యూరో, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): డార్క్‌నెట్‌లో డ్రగ్ మాఫియా దందా నిర్వహిస్తుంది. డ్రగ్‌ను ఎంత కట్టడి చేసేందుకు ప్రయత్నించిన డార్క్‌నెట్‌లో బుక్ చేసి కొరియర్‌లో తెప్పించుకున్నారు. డార్క్‌నెట్‌లో జరిగే దందాపై గతంలో హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్(హెచ్‌న్యూ) లోతైన దర్యాప్తు జరిపి డ్రగ్ మాఫియా వద్దకు వెళ్లి గోవాలో ఉండే మాఫియా కింగ్ పిన్‌లను అరెస్ట్ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేస్తూ డిమాండ్, సప్లై లింక్‌లను తెంచేస్తూ అటూ డ్రగ్ మాఫియా డాన్‌లను.. ఇటూ డ్రగ్ వాడే వినియోగదారులకు ముచ్చెమటలు పట్టించారు. ఈ నేపథ్యంలో డార్క్‌నెట్‌లో 'నో సేల్ ఫర్ తెలంగాణ పీపుల్' 'నో సేల్ ఫర్ హైదరాబాద్ పీపుల్' అంటూ పోస్టులు వెలిశాయి. అప్పట్లో హెచ్‌న్యూ కఠినంగా వ్యవహరించిన తీరుతో ఇతర రాష్ట్రాల్లోని డ్రగ్ డాన్‌లకు భయం నెలకొంది. అయితే తిరిగి డార్కు వెబ్‌ల నుంచి దందాను డ్రగ్ మాఫియా షూరు చేసింది. ప్రస్తుతం టీనాబ్ డ్రగ్స్‌ను అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్నా.. తిరిగి డార్కు వెబ్ యాక్టివ్ కావడం ఆందోళన కల్గిస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్ అనేది మన రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయడంలో నేడు పోలీసు, ఎక్సైజ్ యంత్రంగాలు విఫలమవుతున్నాయి. గంజాయి నుంచి కొకైన్ వరకు రక రకాలైన డ్రగ్ నేడు మార్కెట్లో ఎక్కడో ఓ దగ్గర లభిస్తుంది. కొరియర్, స్పీడ్ పోస్టు సర్వీస్‌ల ద్వారా డ్రగ్స్ రవాణా జరుగుతుంది.

ఇతర రాష్ట్రాల నుంచి ..

డ్రగ్స్ వినియోగదారులు ఇక్కడ ఉన్నప్పటికీ ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచే హైదరాబాద్‌కు సరఫరా అవుతంటాయి. గోవా, బెంగుళూర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా తదితర ప్రాంతాల నుంచి డ్రగ్స్ రవాణా అవుతుంది. ఇందులో కొన్ని కొరియర్ సర్వీస్‌ల ద్వారా జరుగుతుండగా మరికొన్ని పబ్లిక్, ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా కూడా జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో బయటపడుతుంది. ఎన్ని కొరియర్ సర్వీస్‌లున్నాయి, పార్శిల్ సర్వీస్‌లెన్ని ఉన్నాయనే విషయంపై దర్యాప్తు సంస్థలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాల్సిన అవసరముంది. అయితే ఆ దిశగా ఇటీవల ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఒక పక్క డార్క్ వెబ్, మరో పక్క రవాణా మార్గాలపై నిఘా విభాగాలు దృష్టి పెడితే కొంతలో కొంతైన డ్రగ్స్‌ను కట్టడి చేయవచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇప్పుడు పట్టుబడుతుంది కొంతేనని, ఇంకా ముమ్మరంగా కసరత్తు చేసి నిఘాను మరింత పటిష్టం చేస్తే డార్క్ నెట్ డ్రగ్ మాఫియాను కట్టడి చేయవచ్చని అభిప్రాయపడుతున్నారు.

కట్టుకున్నోడే కాలయముడు

అనుమానంతో భార్యను చంపిన భర్త
చెత్త డబ్బాలో మృతదేహం దొరికిందంటూ బుకాయింపు
పోలీసుల అదుపులో నిందితుడు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 10: అనుమానంతో కట్టుకున్న భార్యను భర్త కత్తితో దాడి చేసి హతమార్చాడు. ఈ ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. హుమాయున్ నగర్ లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ హసన్,అస్మా బేగం(38) భార్యాభర్తలు. మద్యానికి బానిసైన భర్త నిత్యం తాగి వచ్చి భార్యను హింసించేవాడు. అస్మాబేగం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఫెరోజ్ ఖాన్ ఇంట్లో వంట మనిషిగా పని చేస్తుంది. దీంతో భార్యపై భర్త హసన్ అనుమానం పెంచుకున్నాడు. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. రోజు మాదిరిగానే ఫెరోజ్‌ఖాన్ ఇంట్లో పని చేసేందుకు వచ్చిన భార్యను వెంబడించిన హసన్ ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహించిన హసన్ కత్తితో అస్మాబేగంపై దాడి చేసి హత్య చేశాడు. భార్య మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తీసుకువచ్చాడు. అనుమానం వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని హసన్‌ను నిలదీయగా ఈ మృతదేహం చెత్త డబ్బాలో దొరికిందని బుకాయించేందుకు యత్నించాడు. సిబ్బంది అక్కడే ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ పోలీసులకు, అఫ్జల్‌గంజ్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హసన్‌ను ప్రశ్నించగా తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. నాంపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

అస్మా బేగం(ఫైల్)

వాతావరణ మార్పులతో వర్షంపై స్పష్టత..

- సముద్రాల అధ్యయనంతో మరింత స్పష్టత
- ఉష్ణోగ్రతలు, గాలి తీవ్రతను బట్టి ముందుగానే అంచనా
- ఇన్‌కాయిస్‌లో జరిగిన సదస్సులో పరిశోధకుల వెల్లడి

సిటీబ్యూరో, ఆగస్టు 10(నమస్తే తెలంగాణ) : వాతావరణంలో కలిగే మార్పులతో రాబోయే వర్షాలను అంచనా వేయడానికి వీలు ఉంటుందని, ముఖ్యంగా సముద్ర ప్రాంతంలో కలిగే మార్పులను సునిశీతంగా అధ్యయనం చేయగలిగితే 99శాతం ఖచ్చితత్వంతో వాతావరణాన్ని అంచనా చేయవచ్చని పలు పరిశోధన కేంద్రాల నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్(ఇన్‌కాయిస్)లో జరిగిన సదస్సులో జాతీయ స్థాయి పరిశోధనవేత్తల చర్చాగోష్ఠి జరిగింది. పర్యావరణ మార్పుల కంటే సముద్ర తీర ప్రాంతంలో వేగంగా మారిపోయే ఉష్ణోగ్రతలు, గాలితీవ్రత, తేమ ఆధారంగా రాబోయే వర్షాల తీవ్రతను ముందుగానే గుర్తించడానికి వీలు ఉందని నిపుణులు పేర్కొన్నారు. ప్రాథమిక అంశాలపై సమగ్రమైన అవగాహన ఉంటే సరిపోతుందని వెల్లడించారు. కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్రన్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై చర్చించారు. తీర ప్రాంతంలో నలువైపులా గాలివీచిన సమయం, శాటిలైట్ డేటా ఆధారంగా సరైన ఫలితాలను పొందడానికి అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. సదస్సులో భాగంగా పరిశోధకులు పలు అంశాలపై జరిగిన చర్చాగోష్ఠిలో స్పేస్ టెక్నాలజీలో సుస్థిర విధానాలను అవలంభించాల్సిన అవసరం ఉందని రవిచంద్రన్ పేర్కొన్నారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ డైరెక్టర్ శైలేశ్ నాయక్.. హిమాలయ శ్రేణులు, పశ్చిమ కనుమల ప్రాంతాల్లో ముందస్తు వాతావరణ హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తీర ప్రాంతాల్లో సుస్థిరమైన విధానాలతో చేపలవేట నిర్వహించేలా జాలర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్, స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నిలేశ్ దేశాయ్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ శ్రీనివాస కుమార్, ఎన్‌జీఆర్ఐ మాజీ డైరెక్టర్ హర్ష గుప్తా లు వాతావరణ మార్పులు, పర్యవసానాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థ విధివిధానాలపై చర్చించినట్లుగా ఇన్‌కాయిస్ పేర్కొంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★Know Urs Past, Present, Future/Studies/Job in Aboroad Place, Political Life, Legal Matters, Marriage Time, Health, Simple Remedies, Gem Stones Warranty. Contact: G.Ravi - 9885498275. NT-336662

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 9603232008. NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సల్ఫీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 – కార్తికంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 – రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/–. Ph: 9908844377. NT-332607

★23/09-రామేశ్వరం, అరుణాచలం, శ్రీరంగం 22 యా॥, 10 రో॥; *19/10-8 జ్యోతి॥, 5 ద్వార॥, 13 రో॥*; నవంబర్‌లో కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥; *05/12-కాశీలో 9 ని॥*; 21/01-గంగాసాగర్, గౌహతి, బైద్యనాథ్ 12 రో॥. భాస్కర రావు, Ph: 9848486847. NT-331661

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL–కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/–మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

PLOT FOR SALE

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★Plot for Sale: 200 Sq.yds., Near Gungal, Yacharam, Ibrahimpatnam. Ph: 8096271424. NT-03347

★శ్రావణ మాసంలో కొమురవెల్లి చేర్యాలకు దగ్గరలో & గంధమలలో తక్కువ ధరలో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోండి, తులం బంగారపు ఆభరణం బహుమతిగా తీసుకోండి. సంప్ర: 8919302962 / 7702925337. NT-339544

★శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్, Ph: 7569805677. NT-327662

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర FOXCON & TSIIC దగ్గరలో HMDA లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. నియర్ by IT సెక్టార్. సంప్ర॥ 9603849814. NT-332577

★Plot for Sale @ Shadnagar 150 Sq. Yrd., Rikel 2-Kms From Highway Commercial Corner Plot 206 Sq.yrds. Rs. 8,000/- Per Sq.yard. 9247775531 / 9346298584. NT-332618

LAND FOR SALE

★LAND For SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Ph. 9618537642. NT-331659

★1.65 Acres of Land on Sale at Neppalli, A.P. 2 Km from Davuluru Toll, 600m from NH 65, 4 Km from Kankipadu. Ph: 8309987010. NT-332513

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2&3 BHK, 1000-1550 Sft. @ 5500 Per SFT. Gym, Party Area, 100% Vastu, Power Backup Ph: 9989225665, 8790738313. NT-331714

HOUSE FOR SALE

★Kompally, Triplex Villa for Sale: Gated Community, Behind NCL Colony, 238 Sq.yds., 5 BHK, 3545 Sft., N/E Facing, Internal Lift @ 3.60 Cr. Cont: 9440631039. NT-332564

★House for Sale at Bhavani Nagar (DSNR), Road No. 11, 90 Sq.yds., Asbesttas (Registered), East Facing 50 Lakhs. 7698729260. NT-332511

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

WANTED

★Wanted Field Officer for Security Company. Salary upto 25,000/- Fuel and Perks Extra. Contact: 9885496387, 9246183006. NT-325798

★Need Experienced Ladies and Gents Cutting Master, Tailors and Asistant Fashion Designers for a Boutique in Kompally. Call: 9849165332. NT-18658

CHANGE OF NAME

★